వనదేవతలకు వందనం

వెల్గటూర్: సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్న విప్ అడ్లూరి

గొల్లపల్లి, ఫిబ్రవరి 23: చిల్వాకోడూర్ ఎక్కల దేవి గుట్టవద్ద నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శుక్రవారం వన దేవతలను భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేసింది.

పెగడపల్లి, ఫిబ్రవరి 23: పెగడపల్లి సమ్మక్క-సారలమ్మ వద్ద జాతర వైభవంగా కొనసాగుతున్నది. రాజరాజేశ్వరస్వామి ఆలయ కమిటీ నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మను శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఎస్సై రామ కృష్ణ ఏర్పాట్లను పరిశీలించి సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు.

ధర్మపురి, ఫిబ్రవరి 23: ధర్మపురి శివారులో గల సమ్మక్కసారలమ్మ గద్దెల వద్ద వనదేవతల జాతరకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. పూజారి బైరబోయిన వెంకటయ్య సంప్రదాయం పూజలు నిర్వహించారు. శనివారం బలిహరణ పూజా కార్యక్రమం ఉంటుందని జాతర కమిటీ చైర్మన్ శంకర్‌రాజు తెలిపారు.

వెల్గటూర్, ఫిబ్రవరి 23: ఎండపల్లి మండలం రాజారంపల్లి లో శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమ్మక్కసారలమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వెల్గటూర్ మండలాధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 23: పొలాసలో మూడు రోజులుగా సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

నేడు బలపరీక్ష

మల్యాల, ఫిబ్రవరి 23 : మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానానికి జిల్లా సహకార అధికారి సత్యనారాయణ సమక్షంలో శనివారం బలపరీక్ష నిర్వహించనున్నారు. ససంఘ పరిధిలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా రేపు అవిశ్వాస బలపరీక్ష నెగ్గుతుందా? లేదా? ఎంత మంది డైరెక్టర్లు హాజరు అవుతారో వేచి చూడాల్సి ఉంది.

ఎరువుల దుకాణాల తనిఖీ

పెగడపల్లి, ఫిబ్రవరి 23: ధర్మపురి ఏడీఏ రాంచందర్ శుక్రవారం మండల కేంద్రంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. షాపుల్లో స్టాకు బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు లైసెన్స్ కాపీలను గోడకు అమర్చాలని, రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు బిల్లులు ఇవ్వాలని సూచించారు. ఎమ్మార్పీ కన్నా ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఈవోలు నవీద్, మల్లేశం ఉన్నారు.

బహుమతుల ప్రదానం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 23: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు గత సెప్టెంబర్ 15న వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం ఆర్డీవో శ్రీనివాస్ బహుమతులను ప్రదానం చేశారు. సత్యసాయి సేవాసంస్థల జిల్లా అధ్యక్షుడు వెలయేశ్వర్, బాస శ్రీనివాసరావు, శేషశయన, బాల వికాస విభాగం ఇన్‌చార్జి శరత్‌చంద్ర, ఆధ్యాత్మిక విభాగం ఇన్‌చార్జి లక్ష్మణ్‌గౌడ్, పావని, ఉమారాణి, హర్షిణి ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

మేడిపల్లి, ఫిబ్రవరి 23 : మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ స ందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. ఇక్కడ కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై శ్యామ్‌రాజ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
FLAT FOR SALE

★ప్రజ్ఞాపూర్ కలీంనగర్ హైవే ప్రక్కన తక్కువ బడ్జెట్‌లో Luxury అపార్ట్‌మెంట్‌లో Flats కలవు. Sft. 1010, బ్యాంకు లోన్ కలదు. రెడీ టు ఆక్యుపై. Ph: 9396910449.
NT-536
NAME CHANGE
★Sahanaz Fathima, D/o. Gous Moinoddin H.No. 6-4-111/1 Vidyanagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name & Father Name was changed as Mohammad Shahenaz Fathima D/o Mohammad Ghouse Mohiuddin.
NTK-317475
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

కాలువలో పడి వృద్ధురాలి మృతి

మెట్‌పల్లి,ఫిబ్రవరి 23: మెట్‌పల్లి శివారులోని ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కాలువలో పడి సిర్ప సుజాత (60) మృతి చెందినట్లు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో సుజాత నివసిస్తున్నది. అనారోగ్యం, మతి స్థిమితం సరిగాలేక ఇబ్బంది పడుతుంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కాకతీయ కాలువలో పడిపోయంది. పోలీసులు ఆమెను బయటకు తీసి దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కూతురు సంధ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పేర్కొన్నారు.

టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 23 : టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆబ్కారీ శాఖ జిల్లా పర్యవేక్షకుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, కార్యదర్శి నాగేందర్‌రెడ్డి శుక్రవారం సన్మానించారు. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి రమేశ్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, డీఎంహెచ్‌వో శ్రీధర్, వెటర్నరీ ఏడీ నరేశ్, గణేశ్, రాజేందర్‌రెడ్డి, మధుకర్, మహేశ్, కిరణ్, నగేశ్ పాల్గొన్నారు.

ఎంపీ నిధుల ప్రాసీడింగ్ అందజేత

కోరుట్ల, ఫిబ్రవరి 23: పట్టణంలోని పటేల్ రోడ్డు రజక సంఘం భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి మంజూరైన రూ. 4 లక్షల ప్రాసీడింగ్‌ను బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు శుక్రవారం సంఘ నాయకులకు అందజేశారు. సంఘ భవన అభివృద్ధి కోసం నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తన ఎంపీ నిధుల నుంచి రూ. 4 లక్షలు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే కోరుట్ల నియోజకవర్గానికి ఎంపీ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరైనట్లు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్ తెలిపారు. నిధుల ప్రాసీడింగ్ పత్రాన్ని బీజేపీ కార్యాలయంలో విడుదల చేశారు. నవీన్, వెంకటేశ్, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 : మల్లాపూర్ మండలం ఓబులాపూర్ నుంచి ఇబ్రహీంపట్నంకు చెందిన ఒకరు ఇసుక రవాణా చేస్తుండగా యామాపూర్ శివారులో పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్ శుక్రవారం తెలిపారు. రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

కూలీల సంఖ్య వందకు పైగా ఉండాలి

కథలాపూర్, ఫిబ్రవరి 23 : ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలీల సంఖ్య వందకు పైగా ఉండాలని అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్ ఆదేశించారు. శుక్రవారం భూషణరావుపేట, పెగ్గెర్ల గ్రామాల్లో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఈసీ లక్ష్మయ్య, టీఏలు శ్రీధర్, అంబాజీ పాల్గొన్నారు.

మేడిపల్లికి చేరిన అశుతోష్ సైకిల్ యాత్ర

మేడిపల్లి, ఫిబ్రవరి 23 : బెంగళూర్‌కు చెందిర బెల్లూర్ అశుతోష్ బయోకెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేసి దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల జీవన విధానంపై ఆర్టికల్స్ రాయాలని మైసూర్ నుంచి 13 మార్చి 2023న ఆల్ ఇండియా సైకిల్ యాత్ర ప్రారంభించాడు. శుక్రవారం మేడిపల్లి మీదుగా కోరుట్ల వెళ్తుండగా తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేందర్ కలిసి, అశుతోష్ ను అభినందించారు. మరో సంవత్సరంలోగా అన్ని రాష్ట్రాలు పూర్తి చేస్తానని అశుతోష్ పేర్కొన్నారు.

రేషన్ షాపు కోసం ఎమ్మెల్యే వినతి

కథలాపూర్, ఫిబ్రవరి 23 : రాజారాం తండాలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు. రాజారాం తండాలో కొత్తగా రేషన్‌షాపు, తుర్తిలో రేషన్ డీలర్‌ను నియమించాలని కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్‌కు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు.

పంటలు పరిశీలించిన వ్యవసాయాధికారి

సారంగాపూర్, ఫిబ్రవరి23: బీర్‌పూర్ మండలం చర్లపల్లిలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి శుక్రవారం పంటలను పరిశీలించారు. వరి పంటలో అగ్గితెగులు యాజమాన్య పద్ధతులపై రైతులకు పలు సూచనలు చేశారు. మండల వ్యవసాయాధికారి తిరుపతి నాయక్, ఏఈవో సందీప్ పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనృసింహుని సన్నిధిలో వసంతోత్సవం

సారంగాపూర్, ఫిబ్రవరి 23: బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం వసంతోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్, ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్, చైర్మన్ సామ్రాట్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో ఎండ్ల బండ్ల పోటీలు

పెగడపల్లి, ఫిబ్రవరి 23: లింగాపూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమార్చన, ఎండ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. విజేతలకు బంగారు, వెండి బహుమతులు అందజేశారు. శనివారం స్వామి వారి రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

నాలుగో రోజుకు నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

కొడిమ్యాల, ఫిబ్రవరి 23 : నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాలుగో రోజు గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్‌చార్యులు, రజినికాంత్‌చార్యులు, మనోజ్‌చార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చెన్నాడి సత్యానారాయణరావు, ఈవో అనూష, జూనియర్ అసిస్టెంట్ రవి తదితరులున్నారు.

నేటి నుంచి శ్రీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

మారుతీనగర్, ఫిబ్రవరి,23 : మెట్‌పల్లి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం సత్యనారాయణ స్వామి కథలు, ఆదివారం అఖండ దీపారాధన, సోమవారం కల్యాణం, మంగళవారం పూర్ణాహుతి ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందిత మృతి బాధాకరం

●జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే , జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత తదితరులు లాస్యనందిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించి, అంతలోనే మృతిచెందడం బాధాకరమన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, మండలాధ్యక్షుడు బాల ముకుందం, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, మల్లేశంయాదవ్, రాజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే సంతాపం

మెట్‌పల్లి,ఫిబ్రవరి 23: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతిపై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి కలుగాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కలిగించాలని ఆకాంక్షించారు.



జగిత్యాల కలెక్టరేట్: ఎమ్మెల్యే లాస్యనందిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్

భీమారంలో కొవ్వొత్తుల నివాళి

మేడిపల్లి, ఫిబ్రవరి 23 : భీమారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం బహుజన సంఘ సభ్యులు ఎమ్మెల్యే లాస్య నందిత చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఎంపీటీసీ అర్జున్, జీర్ణ్ణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, రాజేశ్, కుమార్, వెంకటేశ్, పరమేశ్, రఘు, దీపక్ ఉన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో ..

కొడిమ్యాల, ఫిబ్రవరి 23 : మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యం లో లాస్యనందితకు కొవ్వొత్తుల నివాళులర్పించారు. ఇక్కడ కొడిమ్యాల మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు రవీందర్, రాజు, అంజన్‌కుమార్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- కలెక్టర్ షేక్‌యాస్మిన్‌బాషా
- అధికారులతో సమీక్షా సమావేశం

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు

జగిత్యాల, ఫిబ్రవరి 23 : ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు డిసెంబర్ 31 నాటికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ శుక్రవారం బ్యాంకు అధికారులు, సంబంధిత ఏజెన్సీతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై కలెక్టర్ సమీక్షించి మాట్లాడారు. జిల్లాలో సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు వ్యవసాయ రుణాలు రూ.1400 కోట్లు, వ్యవసాయ టర్మ్ రుణాలు రూ.578 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రెండోవిడుతలో 5683 మంది వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రుణాల కింద రూ.330 కోట్లు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం కింద 192 మందికి మంజూరు చేశామని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ కింద 252 యూనిట్లు మంజూరు చేశామన్నారు. జిల్లాలో స్వశక్తి సంఘాలకు రూ.586 కోట్లు, పట్టణ ప్రాంత సంఘాలకు రూ.54.57 కోట్లు అందించామని తెలిపారు. అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేటు బ్యాంకులు కొన్ని స్కీంలలో ఆశించిన స్థాయిలో ప్రగతి సాధించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరం పొటెన్షియల్ లింక్‌డ్ క్రెడిట్ ప్లాన్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ పొన్న వెంకటరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డిప్యూటీ హెడ్ ఆర్బీఐ ఎల్‌డీవో సాయితేజారెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ రాంప్రసాద్, డీఆర్డీవో సంపత్‌రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు సాయిబాబా, ఎఫ్ఎల్‌సీ కోట మధుసూదన్‌తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ కలెక్టర్ యాస్మిన్ బాషాను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, హైదరాబాద్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్‌ను టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రమేశ్, అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ అరిగెల అశోక్, డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్, కోశాధికారి గణేశ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజేందర్ రెడ్డి, డాక్టర్ మనీషా, ఏఈ అశోక్ రాజ్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఇతర గెజిటెడ్ అధికారులు సన్మానించారు.

ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 23 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 14 వరకు జరుగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 14,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. జవాబు పత్రాలను ఎస్కార్ట్ సహకారంతో పోస్ట్ ఆఫీస్‌లకు తరలించాలన్నారు. అదనపు కలెక్టర్ లత, ఇంటర్ విద్యాశాఖ అధికారి నారాయణ, ఆర్డీవోలు రాజేశ్వర్, శ్రీనివాస్, శ్రీనివాసరావు ఉన్నారు.

లలితామాత ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

జగిత్యాల రూరల్, ఫిబ్రవరి 23: జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వేయి లింగాల ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ఎమ్మెల్సీని సన్మానించారు. ఇక్కడ నాయకులు గిరి నాగభూషణం, చంద్రశేఖర్ రావు, బఆలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్‌పర్సన్ చెల్లం స్వరూప, అర్చకుడు అజయ్ శర్మ పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల, ఫిబ్రవరి 23 : జిల్లా కేంద్రంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ గృహంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు ఎరవెల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, రిటైర్డ్ ఎండోమెంట్ అధికారి ఊటూరి ప్రభాకర్ తదితరులు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డికి మద్దతు పలుకనున్నట్లు తెలిపారు. అలాగే రాయికల్ మండలం భూపతిపూర్‌కు చెందిన పద్మశాలీ సంఘ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ సమస్యలను వివరించగా జీవన్ రెడ్డి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ అందించారు. సంఘం అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

విప్ అడ్లూరికి ఎమ్మెల్సీ పరామర్శ

ధర్మపురి, ఫిబ్రవరి 23: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొంది శుక్రవారం ధర్మపురికి చేరుకున్నారు. కాగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విప్ లక్ష్మణ్‌కుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఇక్కడ బుగ్గారం, ధర్మపురి జడ్పీటీసీలు రాజేందర్, అరుణ ఉన్నారు.

స్వచ్ఛ జగిత్యాలే లక్ష్యంగా మున్సిపల్ బడ్జెట్

జగిత్యాల అర్బన్, ఫిబ్రవరి 23 : మౌలిక సదుపాయల కల్పన, హరిత, స్వచ్ఛ జగిత్యాలే లక్ష్యంగా జగిత్యాల మున్సిపల్ బడ్జెట్ రూపకల్పన చేసినట్లు మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌ను జగిత్యాల మున్సిపల్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రూ. 62.40 కోట్లతో రూపొందించిన బడ్జెట్‌లో 10 శాతం హరిత నిధికి కేటాయించామన్నారు. పట్టణాభివృద్ధి, సుందరీకరణకు మిగతా నిధులు కేటాయించామని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, టీపీవో శ్రీనివాస్, టీపీఎస్ తేజస్విని, జేఏవో గణేశ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

ధర్మపురి, ఫిబ్రవరి 23: మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ వార్షిక బడ్జెట్‌ను రూపొందించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన 2024-25 వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రూ.1411.90 లక్షల వార్షిక బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు. హరిత ధర్మపురి లక్ష్యంగా గ్రీన్ బడ్జెట్‌కు 10 శాతం నిధులు, పారిశుధ్య నిర్వహణకు రూ.67 లక్షలు, మౌలిక సదుపాయాలు, పార్కులు, ఆటస్థలాలు, పబ్లిక్ టాయ్‌లెట్స్, ఓపెన్‌జిమ్ తదితరాలకు రూ.11.07 లక్షలు కేటాయించామని వెల్లడించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ గంగాధర్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ రైతులకు శిక్షణ

గొల్లపల్లి, ఫిబ్రవరి 23: ఆయిల్ పామ్ పంటను సాగుచేసే రైతులకు వెంగళాపూర్ లో శుక్రవారం అధికారులు శిక్షణ ఇచ్చారు. ఆయిల్ పామ్ సాంకేతిక సలహాదారు శ్రీ రంగనాయకులు రైతులకు సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మేనేజర్ విజయ్ భరత్, కార్యదర్శి నయూముద్దీన్, మాజీ సర్పంచ్ కిషన్, మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

తోటలను సందర్శించిన డైరెక్టర్

జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 23 : జగిత్యాల మండలం లక్ష్మీపూర్‌లో సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను భారత ఆయిల్ పామ్ పరిశోధనా స్థానం పెదవేగి డైరెక్టర్ డాక్టర్ సురేశ్ ఆయిల్‌పామ్ సాంకేతిక సలహాదారు డాక్టర్ వైఎస్ రంగనాయకులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులకు ఆయిల్‌పామ్ సాగులో సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌వో టెక్నికల్ శ్యామ్‌ప్రసాద్, హెచ్‌వో స్పందన, లోహియా మేనేజర్ విజయ్ భరత్ ఉన్నారు.

29న విగ్రహ ప్రతిష్ఠాపన

మేడిపల్లి, ఫిబ్రవరి 23 : భీమారం మండ